
www.vaarthavedhikasurya.com
RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | సోమవారం 24, నవంబర్ 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 183 | పేజీలు: 08 | వెల: 5/

## నేడు కొత్త సీజేఐ ప్రమాణ స్వీకారం..



హైదరాబాద్,నవంబరు 23 (వార్త వేదిక సూర్య): 53వ చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాగా జస్టిస్ సూర్యకాంత్ నేడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఢిల్లీలోని ప్రెసిడెంట్ భవన్‌లో రాష్ట్రపతి ముర్ము ఆయనతో ప్రమాణం చేయిస్తారు. ఈ కార్యక్రమానికి భూటాన్, కెన్యా, మలేషియా, మారిషస్, SL, నేపాల్ దేశాల చీఫ్ జస్టిస్‌లు హాజరుకానున్నారు. సీజేఐ ప్రమాణ స్వీకారానికి విదేశీ అతిథులు రావడం ఇదే తొలిసారి. కాగా సీజేఐగా బాధ్యతలు చేపట్టిన తొలి హరియాణా వ్యక్తిగా సూర్యకాంత్ నిలవనున్నారు.



## ప్రతి విద్యార్థికి చదువు, క్రమశిక్షణ, శారీరక దృఢత్వం ముఖ్యం

- మేం చదువుకునే రోజుల్లో ప్రభుత్వ బడుల్లో తరగతి గదులు సరిగా లేవు చెట్లకిందే చదువుకునేవాళ్ళం, సరైన సౌకర్యాలు లేవు
- ఇప్పుడు సౌకర్యాలు కల్పిస్తున్నాం చదివే బాధ్యత మీపై పెరిగింది
- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తెలంగాణ ప్రభుత్వం రెసిడెన్షియల్ పాఠశాలల్లో మెస్ చార్జీలను పెంచింది
- నాణ్యమైన విద్యను అందించడానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాలను తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించింది
- సర్వేల్ గురుకుల విద్యాలయంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

2లో..



భారత్ ఫ్యూచర్ సిటీలో వచ్చే నెల 8, 9 తేదీల్లో నిర్వహించ తలపెట్టిన "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్" ఏర్పాట్లను సమీక్షించాను. ఈ సమ్మిట్ కు దేశ విదేశీ ప్రతినిధులు హాజరవుతున్నందున సమ్మిట్ ఏర్పాట్లు, శాంతిభద్రతల నిర్వహణ, సమ్మిట్ వేదికగా తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ ఆవిష్కరణ తదితర అంశాల పై అధికారులకు దిశానిర్ధేశం




# నేడు రిజర్వేషన్ల గెజిట్లు..

**జిల్లాల వారీగా సిద్ధం చేసిన అధికారులు**

**కార్యాలయంలో హార్డ్ కాపీలు ఇవ్వాలని పీఆర్ఆర్డీ ఆదేశాలు**

**గెజిట్ల తర్వాతే ఎన్నికల షెడ్యూల్**


**స్థానిక ఎన్నికల నిర్వహణపై నేడు హైకోర్టు విచారణ**

**ఎన్నికలపై సంసిద్ధతపై ఇప్పటికే ఏజీకి పంచాయతీరాజ్ నోట్**

హైదరాబాద్,నవంబరు 23(వార్త వేదిక సూర్య): రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారులు ఆదివారమే పంచాయతీ రిజర్వేషన్లను ఖరారు చేశారు. ఆర్డీవోలు, ఎంపీడీవోల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు స్థానాల రిజర్వేషన్లను నిర్ణయించారు. ఈ మేరకు ఆయా రిజర్వేషన్ల జాబితాలను సిద్ధం చేస్తున్నారు. ఈ ప్రక్రియ ముగిశాక రిజర్వేషన్ల గెజిట్లను జిల్లాల వారీగా అధికారులు అందజేయనున్నారు. వాస్తవంగా ఆదివారం మధ్యాహ్నమే అనేక జిల్లాల్లో మండలాల వారీగా సర్పంచ్, వార్డు స్థానాలవారీ రిజర్వేషన్ల వివరాలు వాట్సాప్ గ్రూపుల్లో చక్కర్లు కొట్టాయి. ఆదివారం రాత్రి వరకు గెజిట్లను కూడా అధికారులు ముద్రించి సిద్ధంగా పెట్టుకున్నట్టు సమాచారం. సోమవారంలోగా రిజర్వేషన్ల గెజిట్లు జిల్లాలవారీగా తమకు అందజేయాలని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ కార్యాలయం నుంచి ఆదేశాలు వెళ్లాయి. అందుకు అనుగుణంగా కలెక్టర్లు సిద్ధంగా ఉన్నట్టు తెలిసింది.

### నేడు ఎస్ఈసీకి రిజర్వేషన్ల గెజిట్లు

హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలు మినహా ఇతర 31 జిల్లాల అధికారులు జిల్లాల వారీగా పంచాయతీ రిజర్వేషన్ల గెజిట్ కాపీలను సోమవారం ఉదయం 10 గంటల వరకు నేరుగా హైదరాబాద్‌లోని పీఆర్ఆర్డీ కార్యాలయంలో అందజేయాలని ఇప్పటికే ఆదేశించారు. దూరప్రాంత జిల్లాల నుంచి అధికారులు రావాల్సి ఉన్నందున 31 జిల్లాల గెజిట్లు



అందడానికి మధ్యాహ్నం వరకు సమయం పట్టే అవకాశం ఉన్నది. రిజర్వేషన్ల గెజిట్ కాపీలను సోమవారం సాయంత్రం వరకు రాష్ట్ర ఎన్నికల సంఘానికి (ఎస్ఈసీ) పంచాయతీరాజ్ అధికారులు చేరవేస్తారని తెలుస్తున్నది. గెజిట్లు ఎస్ఈసీకి చేరగానే, ఎన్నికల షెడ్యూల్ విడుదలకు మార్గం సుగ మం అవుతుంది. రిజర్వేషన్లు, ఇతర అంశాలను పరిశీలించి ఎస్ఈసీ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను విడుదల చేయనున్నది. ఈ షెడ్యూల్ విడుదల మంగళవారమా?

మిగతా 2లో..

## చండీగఢ్‌ను వదులుకోం

**భగ్గుమన్న పంజాబ్ రాజకీయ పార్టీలు**

**కేంద్ర ప్రభుత్వ బిల్లుతో దుమారం**

**చండీగఢ్‌పై మాకు హక్కుంది: సీఎం మాన్**

**ఆ బిల్లు పంజాబ్‌పై దాడే: కేజ్రీవాల్**




**లాక్కుంటే తీవ్ర పరిణామాలు: కాంగ్రెస్**

**ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు: కేంద్రం**

న్యూఢిల్లీ, చండీగఢ్, నవంబరు 23: కేంద్ర పాలిత ప్రాంతమైన చండీగఢ్‌లో చట్టాలు చేసే అధికారాన్ని రాష్ట్రపతి పరిధిలోకి తెచ్చేందుకు వీలుగా రాజ్యాంగ అధికరణం 131ను సవరిస్తూ బిల్లు తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. చట్ట సభల్లేని కేంద్ర పాలిత ప్రాంతాలైన అండమాన్ నికోబార్ దీవులు, దాద్రానగర్ హవేలీ తరహాలో చండీగఢ్‌ను కూడా రాజ్యాంగ అధికరణం 240 పరిధిలోకి తీసుకురావాలని యోచించింది. దీనికి సంబంధించి పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో బిల్లు పెట్టాలనుకుంది. బిల్లు ఆమోదం పొందితే పంజాబ్ గవర్నర్ పర్యవేక్షణలో ఉన్న చండీగఢ్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్థాయి అధికారి స్వతంత్ర పాలకుడిగా నియమితులవుతారు. అయితే పంజాబ్‌లోని రాజకీయ పార్టీలన్నీ ఈ ప్రతిపాదనను వ్యతిరేకించాయి. చండీగఢ్‌పై కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనతో రాజకీయ దుమారం రేగింది. పంజాబ్‌లో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్, అకాలీదళ్ నేతలు కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను తప్పుబట్టారు. చండీగఢ్‌పై పంజాబ్‌కు హక్కు ఉందని, వదులుకోబోమని సీఎం భగవంత్ మాన్ స్పష్టం చేశారు.



## పుట్టి పెరిగిన ఊరు రుణం తీర్చుకుంటా..

**రహత్‌నగర్‌ను ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతా: మహేశ్ గౌడ్**


**11 ఎకరాల భూమిని గ్రామాభివృద్ధికి విరాళం ఇచ్చిన పీసీసీ చీఫ్**

నిజామాబాద్, నవంబరు 23 (వార్త వేదిక సూర్య): తాను పుట్టి పెరిగిన మారుమూల గ్రామమైన రహత్‌నగర్ రుణం తీర్చుకుంటానని.. రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చుదిద్దుతానని ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ అన్నారు. తన తల్లిదండ్రులు చేసిన సేవల వల్లే ఈ స్థాయికి ఎదిగానని చెప్పారు. నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ మండలంలోని రహత్‌నగర్‌లో దుర్గాదేవి ఆలయ నిర్మాణానికి దేవాదాయ శాఖ నుంచి రూ.50 లక్షలను మంజూరు చేయించిన మహేశ్ గౌడ్.. ఆ నిర్మాణ పనులకు స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డితో కలిసి ఆదివారం భూమి పూజ చేశారు. మహేశ్ గౌడ్ ఊరిలోకి అడుగుపెట్టగానే గ్రామస్థులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం రహత్‌నగర్ గ్రామాభివృద్ధి కోసం మహేశ్ గౌడ్ తన 11 ఎకరాల సొంత భూమిని విరాళంగా ఇచ్చి దాతృత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఇంటిగ్రేటెడ్

మిగతా 2లో..

## తెలంగాణలోనూ అధికారికంగా సత్యసాయి.. శతజయంతి ఉత్సవాలు

- సత్యసాయి.. ప్రజల్లో దేవుడిని చూసిన మహానుభావుడు
- బాబా ట్రస్టు కార్యక్రమాలకు తోడ్పడతాం: సీఎం రేవంత్
- నిస్వార్థ సేవలకు ప్రతిరూపం: ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్
- పుట్టపర్తిలో సత్యసాయి శత జయంతి వేడుకలు



హైదరాబాద్,/పుట్టపర్తి, నవంబరు 23(వార్త వేదిక సూర్య): భగవాన్ సత్యసాయి ప్రజల్లోనే దేవుడిని చూశారని, ప్రేమ ద్వారానే ఏదైనా సాధ్యమవుతుందనేది ఆయన సందేశమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బాబా సందేశం యుగయుగాలపాటు ప్రజలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. తెలంగాణలోనూ సాయిబాబా శతజయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. బాబా సేవా కార్యక్రమాలను విస్తరించేందుకు, ఆయన సిద్ధాంతాలను ప్రతి ఇంటికి చేరవేయడానికి తమ ప్రభుత్వం తోడ్పడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని హిల్‌వ్యూ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన సత్యసాయి శతజయంత్యుత్సవాల్లో రేవంత్ ప్రసంగించారు. "తన సేవలతో ప్రజలలో సత్యసాయి దేవుడయ్యారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందించడం ద్వారా ట్రస్టు లక్షలాది మంది జీవితాలకు వెలుగునిచ్చింది. ప్రభుత్వాలకు సరితూగే స్థాయిలో, కొన్ని సందర్భాల్లో అంతకుమించి సేవలు అందిస్తోంది. ప్రభుత్వ వైద్య సేవలు అందని ప్రాంతాల్లో బాబా ఆస్పత్రులు అనేక మందికి ప్రాణదానం చేస్తున్నాయి. తెలంగాణలోని పాలమూరు, ఏపీలో అనంతపురం జిల్లా లాంటి కరువు ప్రాంతాల్లో ప్రభుత్వాలు పరిష్కరించలేని తాగునీటి సమస్యను బాబా ట్రస్టు పరిష్కరించింది. అందుకే సత్యసాయి ప్రాణమిచ్చే దేవుడి స్థానాన్ని పొందారు" అని రేవంత్ పేర్కొన్నారు. శాంతి, ప్రేమ, నిస్వార్థ సేవలకు భగవాన్ సత్యసాయిబాబా ప్రతిరూపమని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. ఆయన బోధనలు.. 'అందరినీ ప్రేమించు-అందరినీ సేవించు, ఎల్లప్పుడూ సాయపడు, ఎన్నటికీ బాధించకు' వంటివి విశ్వవ్యాప్తంగా కోట్లాది మందిని ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. 1964-65 మధ్య తన కుటుంబానికి సత్యసాయి ఆశీస్సులు అందాయని.. తమిళం మాత్రమే

మిగతా 2లో..

## లేబర్ కోడ్స్‌పై పీఛేముడ్..

**కార్మిక సంఘాల నిరసన పిలుపుతో దిగివచ్చిన మోదీ సర్కార్**

**ముసాయిదా నిబంధనలను రీనోటిఫై చేయాలని నిర్ణయం**

న్యూఢిల్లీ: కొత్త లేబర్‌కోడ్స్‌పై ట్రేడ్ యూనియన్లు దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చిన నేప థ్యంలో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చింది. వేతనాలు, పారిశ్రామిక సంబంధాలు, సాంఘిక భద్రత, వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్‌లను కేంద్ర కార్మికశాఖ శుక్రవారం నోటిఫై చేసిన సంగతి తెలిసిందే. ఈ బిల్లులకు పార్లమెంటు 2019, 2020 లలో ఆమోదం తెలిపింది. 29 కార్మిక చట్టాలకు బదులుగా వీటిని తీసుకొచ్చారు. కానీ తుది నిబంధనలను అప్పట్లో ప్రకటించలేదు. విశ్వసనీయ సమాచారం ప్రకారం, ట్రేడ్ యూనియన్లు తాజా నోటిఫికేషన్లపై నిరసన తెలిపిన నేపథ్యంలో కేంద్ర న్యాయ వ్యవహారాల శాఖ స్పందించింది.

ఈ కోడ్స్‌కు నోటిఫికేషన్ 2020లో విడుదలైన తర్వాత, ఈ మధ్య కాలంలో చాలా మార్పులు జరిగాయి కాబట్టి, వీటిని మళ్లీ నోటిఫై చేయాలని కార్మిక మంత్రిత్వ శాఖకు తెలిపింది. కొత్తగా వచ్చే సలహాలు, సూచనలను ఈ కోడ్స్‌లో చేర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. సలహాలు, సూచనలు ఇవ్వడానికి 45 రోజుల గడువు ఇవ్వనున్నారు. ఆ తర్వాత 45 రోజుల్లో తుది రూపం ఇచ్చి, అమల్లోకి తీసుకొస్తారు. ఇదిలావుండగా, చాలా రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఐదేళ్లలో తమ సొంత నిబంధనలను ప్రకటించాయి. ఆ ముసాయిదా నిబంధనలను తిరిగి నోటిఫై చేయడంపై నిర్ణయం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకే వదిలేశారు.




## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అమ్మితే క్రిమినల్ కేసులు

హైదరాబాద్,నవంబరు 23 (వార్త వేదిక సూర్య): ప్రభుత్వం కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అమ్మితే లబ్ధిదారులపై పీఓటీ యాక్ట్ ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హౌసింగ్ కార్పొరేషన్ యండీ పీవీ గౌతమ్ హెచ్చరించారు. అమ్మిన ఇళ్లను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని స్పష్టం చేశారు. ఇండ్లను అద్దెకు ఇచ్చినా కేటాయింపులు రద్దు చేస్తామని స్పష్టం చేశారు. GHMC పరిధిలో ఇప్పటికే సర్వే పూర్తయ్యిందని, త్వరలో జిల్లాల్లో కూడా పరిశీలిస్తామని చెప్పారు. కొల్లూరు, రాంపల్లిలో కొన్ని ఇళ్లను 20-50 లక్షలకు అమ్ముతున్నట్లు గుర్తించామని తెలిపారు.



SCAN ME

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షునికి సన్మానం

**గట్టుప్పల, నవంబర్ 23(వార్త వేదిక సూర్య):** కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనా కుండే వెంకటేష్ కురుమ గట్టుప్పల్ కురుమ సంగం అధ్యక్షుడు కుండే సత్తయ్య కురుమ ఆధ్వర్యంలో వారి స్వగృహంలో ఘనంగా సన్మానించారు కుండే వెంకటేష్ కురుమ గారు మాట్లాడుతూ కురుమల అభ్యున్నతికి, అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని కురుమలకు ఏ విషయంలో సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకు రావాలని తెలియచేసారు ఈ సన్మాన కార్యక్రమంలో కురుమ సంగం నాయకులు కుండే చిన్న సత్తయ్య, బాలయ్య, రమేష్, శ్రీశైలం, మందుల అశోక్, నరేష్, కిరణ్, గణేష్, బండారు శ్రీశైలం, కాస లింగ స్వామి తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక సహాయం అందజేత

**గట్టుప్పల, నవంబర్ 23(వార్త వేదిక సూర్య):** గటుప్పల మండల కేంద్రం లో ఇటీవలే అనారోగ్యంతో పగిల్లా శంకరయ్య మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను రాష్ట కురుమ యువ చైతన్య సమితి అధ్యక్షుడు కుండే వెంకటేశం పరామర్శించి వారికి 5000.రూపాయల ను ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో. దేందే బిక్షం



కేవైసీఎస్ యాదాద్రి జిల్లా కార్యదర్శి బోడిసే వెంకటేశం గట్టుప్పల మండల కేవైసీస్ కార్యదర్శి కుండే చంద్రయ్య నల్లగొండ జిల్లా కేవైసీస్ కార్యదర్శి కుండే శంకర్ అయోధ్య టిఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి ఆరిఫ్ బిఆర్ఎస్ యూత్ ఖమ్మం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక


**గట్టుప్పల,నవంబర్ 23(వార్త వేదిక సూర్య):**

నారాయణపురం మండలఅధ్యక్షులుగా మన్నెం నరేందర్ రెడ్డి సర్వయిల్ పాఠశాల నుండి, మండల ప్రధాన కార్యదర్శిగా వట్నాల కుమారస్వామి చిల్లాపురం పాఠశాల నుండి జరిగిన ఎన్నికల సమావేశంలో ఎన్నికయ్యారు.



అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి

ఈ ఎన్నికల్లో పరిశీలకులుగా రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి తెలకలపల్లి పెంటయ్య, తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రేపాక ఉమారెడ్డి, ఇరుగు యాదగిరి, జిల్లా బాధ్యులు హర్షవర్ధన్ రెడ్డిలు





పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనటువంటి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పాటుపడుతామని, పెండింగ్ లో ఉన్నటువంటి ఉపాధ్యాయ సమస్యల కోసం నిరంతరము ప్రయత్నం చేస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఎన్నికకు సహకరించినటువంటి సంఘ పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సమావేశానికి విచ్చేసిన మండల కార్యకర్తలు వారికి అభినందనలు తెలిపారు.

# అందేశ్రీ గారికి వినమ్ర నివాళి...



అందేశ్రీ అందేశ్రీ
అందనంత దూరానికి ఎగిరిన స్వర్గ శ్రీ
తెలంగాణ తల్లికి అక్షరాలు పూమాల అల్లిన, కవితాశ్రీ
నదులకు పల్లవి నేర్పిన పల్లవిశ్రీ
తెలం గాణ లోని గాణనికి ప్రాణం పోయిన విద్యాశ్రీ
త్రిలింగ దేశానికి జాతీయగీతాన్ని ఇచ్చిన పితాశ్రీ
అక్షరాలలో అగ్ని కాళికలు పుట్టించిన ఉద్యమశ్రీ
బడబాగ్నిని స్వరంలో బంధించిన తాండవశ్రీ
ఆకలిని అస్త్రాలుగా మార్చిన యోధశ్రీ
కన్నీళ్లను, తన్నీరుగా మార్చిన భగీరథశ్రీ
అవమానాలను దిగమింగిన బోళాశ్రీ
జయహో జయహో తెలంగాణ ప్రసాదించిన వరాశ్రీ
అందే శ్రీ, అందెశ్రీ, జోహార్లు నీకు అమరశ్రీ..

- డాక్టర్ బూర నర్సయ్య గౌడ్
మాజీ ఎంపీ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు,
ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన రాష్ట్ర కన్వీనర్, తెలంగాణ








# లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**రేపాల మదన్మోహన్ లైన్స్ క్లబ్ నల్లగొండ జిల్లా గవర్నర్**

**చౌటుప్పల్, నవంబర్ 23 (వార్తా వేదిక సూర్య):** లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో చౌటుప్పల మున్సిపాలిటీలోని బంగారిగడ్డ ప్రాథమిక పాఠశాల నందు లయన్స్ క్లబ్ నల్లగొండ జిల్లా గవర్నర్ రేపాల మదన్మోహన్ గారు విచ్చేసి ఉచిత వైద్య శిబిరం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ లైన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఏర్పడి 108 సంవత్సరాలు గడిచి ప్రపంచవ్యాప్తంగా 210 దేశాలలో విస్తరించి భారతదేశ వ్యాప్తంగా 15 లక్షల సభ్యులతో ప్రతి సంవత్సరం వందల కోట్ల రూపాయలతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి సేవా సంస్థ లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ అని అన్నారు. లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఏర్పడి పది సంవత్సరాలు నిండి అనేక సేవా కార్యక్రమాలు చౌటుప్పల ప్రాంతంలో నిర్వహిస్తూ జిల్లాలోని మంచి గుర్తింపు ఉన్న సేవా సంస్థగా పేరు రావడం చాలా సంతోషమని అన్నారు. ఈరోజు ఉచిత వైద్య శిబిరం ద్వారా పేదవారికి పరీక్షలు చేసి ఉచిత మందుల పంపిణీ కార్యక్రమం సభ్యుల సహకారంతో నిర్వహించడం గొప్ప విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ పోలోజు శ్రీనివాస్, చారి ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా, లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ అధ్యక్షులు తిరందాస్ జగన్నాథ్, కార్యదర్శి అతహర్ పాషా, కోశాధికారి సిలివేరు మంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు గోశిక కరుణాకర్, మోగుదాల రమేష్ ,క్లబ్ సభ్యులు కాసుల వెంకటేశం, కటకం ప్రశాంత్, కొసనం రాంరెడ్డి, వేముల నరసింహ, కాంసెట్టి చంద్రశేఖర్ వనం రాజు, దాచేపల్లి శ్రీనివాస్, చింతల ప్రభాకర్ రెడ్డి, సంపూర్ణ చారి ,యశోద హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బంది ,పాల్గొనడం జరిగింది.





# ప్రతి విద్యార్థికి చదువు, క్రమశిక్షణ, శారీరక దృఢత్వం ముఖ్యం

- మేం చదువుకునే రోజుల్లో ప్రభుత్వ బడుల్లో తరగతి గదులు సరిగా లేవు చెట్లకిందే చదువుకునేవాళ్ళం, సరైన సౌకర్యాలు లేవు
- ఇప్పుడు సౌకర్యాలు కల్పిస్తున్నాం చదివే బాధ్యత మీపై పెరిగింది
- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తెలంగాణ ప్రభుత్వం రెసిడెన్షియల్ పాఠశాలల్లో మెస్ చార్జీలను పెంచింది
- నాణ్యమైన విద్యను అందించడానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాలను తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించింది
- సర్వేల్ గురుకుల విద్యాలయంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**నారాయణపూర్, నవంబర్ 23 (వార్తా వేదిక సూర్య):**

నారాయణపూర్ మండలంలోని సర్వేలు గురుకుల విద్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామ కృష్ణారావు, ఎమ్మెల్సీ వాణిదేవితో కలిసి మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు, భూదానోద్యమ నాయకుడు సర్వేలు గురుకుల విద్యాలయ స్థలదాత మద్ది నారాయణరెడ్డి కాంస్య విగ్రహాలను ఆవిష్కరించారు.

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి... సర్వేల్ విద్యాలయానికి చేరుకున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విద్యార్థులు విద్యాలయ యాజమాన్యం ఘన స్వాగతం పలికారు.. సరస్వతి పూజ అనంతరం కాంస్య విగ్రహాలను ఆవిష్కరించారు. సర్వేలు గురుకుల విద్యాలయంలో భవనాలు నిర్మించి వాటిలో సరైన ఫర్నిచర్ లేని సందర్భంలో తాను ఇన్సియేటివ్ తీసుకొని ఫర్నిచర్ కల్పించామని గుర్తు చేశారు... సర్వేలు గురుకుల విద్యాలయంలో చదివిన విద్యా





ర్థులు ప్రపంచవ్యాప్తంగా ఉన్నారని అన్నారు. తాము చదువుకునే రోజుల్లో మీకున్న సౌకర్యాలు మాకు లేవని,తరగతిగదులు లేక చెట్ల కింద కూర్చొని చదువుకునే వాళ్ళమని నాటి రోజులను గుర్తు చేసుకున్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి తమ తల్లి దండ్రులతోపాటు ఈ ప్రాంత పేరు నిలబెట్టాలని అభిలషించారు.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సదుద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెసిడెన్షియల్ పాఠశాలలో మెస్ చార్జీలను పెంచిందని, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించడానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ప్రారంభిస్తున్నామని అన్నారు.ప్రతి విద్యార్థికి చదువుతోపాటు క్రమశిక్షణ శారీరక దారుఢ్యం అవసరమని అప్పుడే సమాజంలో మనగలుగుతారని అన్నారు... సర్వేల్ గురుకుల విద్యాలయం దేశంలోనే మొట్టమొదటి



గురుకుల విద్యాలయం మన మునుగోడు నియోజకవర్గంలో ఉండడం నిజంగా మనకు గర్వకారణం అన్నారు...

ఈ కార్యక్రమంలో దివంగత మాజీ ప్రధాని కూతురు ఎమ్మెల్సీ వాణి దేవి , ఆయన కుమారుడు ప్రభాకర్ రావు గారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు , తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ డిజిపి టీఎస్పీఎస్సీ మాజీ చైర్మన్ మహేందర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, గురుకుల సెక్రటరీ రమణ కుమార్ గారు, యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ గారు, గురుకుల కళాశాల ప్రిన్సిపల్ సతీష్ కుమార్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి గారు, సర్వేల్ గురుకుల పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణలోనూ అధికారికంగా సత్యసాయి.. శతజయంతి ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

తెలిసిన తన అత్తయ్య ఒంటరిగా పుట్టపర్తికి వచ్చి, 15 రోజులు ఇక్కడ ఉండి బాబా ఆశీస్సుల అందుకోవడం దైవిక శక్తికి నిదర్శనమని గుర్తు చేసుకున్నారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్టు దేశవ్యాప్తంగా అందిస్తున్న సేవలను ప్రశంసించారు. సంఘర్షణలు, ఒత్తిళ్లతో నిండిన నేటి ప్రపంచానికి ఆయన బోధించిన ప్రేమ, ఐక్యత, సేవ వంటి విలువలు మరింత అవసరమన్నారు. కాగా, మానవ విలువల వికాసానికి సత్యసాయి అందించిన సేవలు అపూర్వమని త్రిపుర గవర్నర్ ఎన్.ఇంద్రసేనారెడ్డి కొనియాడారు. మానవత్వం, దైవత్వం మధ్య ఉన్న దూరాన్ని తగ్గించేందుకు సత్య సాయి ట్రస్టును ఏర్పాటు చేయడం బాబా తీసుకున్న దైవ నిర్ణయమని చెప్పారు. ఆయన శత జయంత్యుత్సవాలు భావి తరాలకు సేవామార్గంలో పునఃసమర్పణగా నిలవాలని ఆకాంక్షించారు.

**లక్ష్యం కోసం అవతరించిన మహోన్నతుడు**

ప్రజలకు జ్ఞానాన్ని బోధించి, సన్మార్గం చూపే లక్ష్యంతో అవతరించిన మహోన్నతుడు సత్యసాయిబాబా అని ఏపీ సీఎం చంద్రబాబు చెప్పారు. “సమాజ సేవ, సమస్యకు పరిష్కారం, ఆధ్యాత్మిక భావన, ప్రశాంత జీవనం, ముక్తి మార్గంతో కోట్ల మంది జీవితాలను బాబా ప్రభావితం చేశారు. విశ్వశాంతి, విశ్వ సౌభాగ్యం, సకల జనుల సంక్షేమాన్ని ఆయన కోరుకున్నారు. భగవాన్ మనో దర్శనం ద్వారా దేశ, విదేశాల నుంచి సంపన్నులు, ప్రముఖులు వచ్చి ఆయన సేవా మార్గాన్ని అనుసరించారు. ఎక్కడా లేని ప్రశాంతతను పుట్టపర్తిలో పొందారు” అని పేర్కొన్నారు. ఇక ప్రేమ, అహింస, సత్యం, ధర్మం, శాంతి ప్రతి మనిషి జీవిత పరమార్థమని సత్యసాయి బోధించారని.. భగవాన్ శతజయంత్యుత్సవాల్లో పాల్గొనడం తన అదృష్టమని మంత్రి లోకేశ్ చెప్పారు.

# పుట్టి పెరిగిన ఊరు రుణం తీర్చుకుంటా..

(మొదటి పేజీ తరువాయి)

స్కూల్‌కు 10 ఎకరాలు, సబ్ స్టేషన్‌కు ఎకరా భూమి ఇచ్చానని, తన గ్రామానికి ఎంత సేవ చేసినా తక్కువేనన్నారు. రహత్‌నగర్ మీదుగా కొండగట్టు ఆంజనేయ స్వామి, వేములవాడ, ధర్మపురి దేవాలయాలను కలుపుతూ టెంపుల్ కారిడార్ రోడ్డు నిర్మాణానికి రూ.380 కోట్లు మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం వల్ల తమ గ్రామం అభివృద్ధి జరుగుతుందన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆయన ఎగరవేశారు. ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మహిళలకు చీరలను అందజేశారు.

**కాంగ్రెస్ హయాంలోనే బీసీలకు ప్రాధాన్యం..**

తెలంగాణలో బీసీలు 65 శాతం మంది ఉన్నారని, బీసీలంతా ఏకం కావాల్సిన అవసరముందని మహేశ్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే బీసీలకు ప్రాధాన్యం దక్కిందని అరుగుల రాజారాం, వి.హను మంతరావు, డి.శ్రీనివాస్ వంటి వారిని పీసీసీ చీఫ్‌లుగా నియమించారని గుర్తు చేశారు. నిజామాబాద్‌లోని ప్రగతినగర్ మున్నూరుకాపు సంఘంలో జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ధర్మపురి సంజయ్ ప్రమాణస్వీకారానికి ముఖ్య అతిథిగా హాజరై మహేశ్ గౌడ్ ప్రసంగించారు.

# నేడు రిజర్వేషన్ల గెజిట్లు

(మొదటి పేజీ తరువాయి)

బుధవారమా? అనే దానిపై స్పష్టత రావాల్సి ఉన్నది. మంగళవారం క్యాబినెట్ సమావేశం ఉన్నందున 26న షెడ్యూల్ విడుదలకే ఎక్కువ అవకాశాలు ఉన్నాయని తెలుస్తున్నది.

**నేడు హైకోర్టులో కేసు విచారణ**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ అంశంపై నమోదైన కేసు హైకోర్టులో సోమవారం విచారణకు రానున్నది. పంచాయతీ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని, ఏర్పాట్లు పూర్తయ్యాయని పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ప్రభుత్వానికి పూర్తిస్థాయి నోట్ ఇచ్చారు.

ఆ నోట్‌ను అడ్వొకేట్ జనరల్‌కు అందజేసింది. స్థానిక ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని విచారణ సందర్భంగా ఏజీ హైకోర్టుకు వెల్లడిస్తారని సమాచారం. కోర్టు ఆదేశం మేరకు 50 శాతం రిజర్వేషను దాటకుండా జీవో 46ను ఇచ్చినట్టు ఏజీ వివరణ ఇచ్చే అవకాశం ఉన్నది. ఈ క్రమంలో కోర్టు నుంచి ఎలాంటి అడ్డంకులు ఉండబోవని తెలుస్తున్నది. జీవో 46ను హైకోర్టులో ఎవరూ సవాల్ చేయలేదని తెలిసింది.

**పొరపాట్లు చేయొద్దు: డైరెక్టర్**

జీవో 46 మార్గదర్శకాలకు అనుగుణంగా గ్రామ సర్పంచ్, వార్డులవారీ రిజర్వేషన్ల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలిచ్చినట్టు పీఆర్ఆర్డీ డైరెక్టర్ సృజన తెలిపారు. గతంలో మాదిరిగా తప్పులు, అక్షర దోషాలు ఉండొద్దని, గెజిట్ ముద్రించడానికి ముందే ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించినట్టు పేర్కొన్నారు. ఈ జీవో కోర్టులో నిలువబోదని హెచ్చరించారు.






# సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు

**మోత్కూరు, నవంబర్ 23 (వార్తా వేదిక సూర్య):**
మండలంలోని 10 గ్రామ పంచాయతీల సర్పంచుల రిజర్వేషన్లను మండల పరిషత్ అధికారులు వెల్లడించారు. పనకబండ బిఎస్సీ మహిళ పొడిచేడుబిఎస్సీ జనరల్ సదర్శాపూర్బీసీ జనరల్ దాచారంబి బీసీ మహిళ అనాజిపురంబిబి బీసీ జనరల్. ముశిపట్ల బి జనరల్ దత్తప్పగూడెంబి జనరల్ పాలడుగు బి జనరల్. పాటిమట్లబిజనరల్ మహిళ రాగిబావి బిబిజనరల్ మహిళ రిజర్వేషన్ ఖరారు అయినట్లు ఎంపీడీవో బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం


**మోత్కూరు, నవంబర్ 23 (వార్తా వేదిక సూర్య):**
మోత్కూరు మండలం సదర్శాపురం గ్రామానికి చెందిన గాజుల బుచ్చమ్మ ఇటీవల ఆకాల మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన బుచ్చమ్మ కుటుంబ



సభ్యులను వి.ఆర్ (వర్రే రాఘవులు). ఫౌండేషన్ నిర్వాహకులు ఆదివారం పరామర్శించారు. అనంతరం 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో. ఆ ఫౌండేషన్ కన్వీనర్ వర్రె హరిప్రసాద్ వి.ఆర్ ఫౌండేషన్ సభ్యులు వర్రె శ్రీనివాస్, లగ్గాని యాదయ్య, సుంకరి సోమయ్య, దొండ కోటి, చంద్రగిరి రామ్మూర్తి, తీగల రామచంద్రయ్య, ఆకుల మహేష్, బెజగం నర్సయ్య గొట్టే వెంకన్న, లగ్గాని సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా వీరన్న ముదిరాజ్ ఎన్నిక


**మోత్కూరు, నవంబర్ 23 (వార్తా వేదిక సూర్య):**
గ్రామ పాలన ఆఫీసర్స్ ఎదుర్కొంటున్న సమస్యలపై ఆదివారం నాడు హైలారాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ ( జి.పి.ఓ )సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నూతన కమిటీని రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీలో రాష్ట్ర కార్యదర్శిగా ఉమ్మడి మోత్కూరు మండలం ధర్మారం గ్రామానికి చెందిన తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు దాసరి వీరన్న ముదిరాజ్ ఆదివారనాడు ఒక ప్రకటనలో



తెలిపారు.గ్రామ పాలన అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలపై తాను నిరంతరం కృషి చేస్తానని వీరన్న చెప్పారు. తన రాష్ట్ర కార్యదర్శి నియమాకానికి సహకరించిన రెవెన్యూ ఉద్యోగుల సంఘం లచ్చిరెడ్డి, గ్రామ పాలన అధికారులందరికీ వీరన్న కృతజ్ఞతలు తెలిపారు.

# డిసీసీ అధ్యక్షులుగా బీర్ల అయిలయ్య ఎంపిక పట్ల హర్షం

**మోత్కూరు, నవంబర్ 23 (వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి డిసిసి అధ్యక్షులు గా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఎంపిక పట్ల బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం నాడు ఆయన మోత్కూరు లో విలేకరులతో మాట్లాడుతూ అయిలయ్య తన చిన్నతనం నుంచే ఉద్యమాల లక్షణాలు అలవార్చు



కోని గ్రామస్థాయి నుంచి ఎమ్మెల్యేగా , ప్రభుత్వ విప్‌గా ఎన్నికై సమర్థవంతంగా పనిచేస్తున్న క్రమంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అయిలయ్య సేవలను గుర్తించి డిసిసి అధ్యక్ష పదవి కేటాయించడం హర్షించదగ్గ విషయమన్నారు. ప్రతినిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్న అయిలయ్య భవిష్యత్ లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని నర్సయ్య ఆకాంక్షించారు.

ఈ సమావేశంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, స్థానిక నాయకులు కోమటి లింగయ్య కొయ్యలకారి జాహంగీర్ నిలిగొండ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.





# పలు సమస్యల మీద మంత్రి శ్రీధర్ బాబుని కలిసిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**ఎల్ బి నగర్, నవంబర్ 23(వార్త వేదిక సూర్య):**
సచివాలయం నందు దుద్దిల్ల శ్రీధర్ బాబు (సమాచార సాంకేతికత, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్లు, పరిశ్రమలు & వాణిజ్యం మ రియు శాసనసభ వ్యవహారాలు రంగా రెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి) గారిని ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్ కోహెడకు అనంతరం బాట సింగారం తరలించి ఇక్కడి ప్రభుత్వ స్థలంలో టీమ్స్ పేరిట 28 అంతస్థుల మల్టీ స్పెషాలిటీ ప్రభుత్వ హాస్పిటల్ నిర్మించేందుకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ భూమి పూజ చేయడం జరిగిందని గుర్తు చేశారు. అప్పుడు నేను చొరవ తీసుకొని హాస్పిటల్ సమీపంలోనే వెయ్యి చదరపు గజాల స్థలంలో పోలీస్ స్టేషన్ కోసం కేటాయించలని కోరడంతో వారు సానుకూలంగా స్పందించి మంజూరు చేయడం జరిగింది.

అలాగే హాస్పిటల్‌కు అనుసంధానంగా ఠాణ బిల్డింగ్, పార్క్, విద్యుత్ సబ్ స్టేషన్ కోసం స్థలం కేటాయించారు. హాస్పిటల్ నిర్మాణ పనులు కూడా ప్రారంభించడం జరిగింది. కానీ ప్రస్తుత ప్రభుత్వం 14 అంతస్థులకు పరిమితి చేయడంతో పాటు పోలీస్ స్టేషన్, పార్క్, విద్యుత్ స్టేషన్ కోసం కేటాయించిన భూమి ఇచ్చే అవకాశం లేదని ఇవ్వలేమని తెలిసింది. భవిష్యత్ నందు మంచినీరు, విద్యుత్ ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలి అంటే ఆ భూమిలో మళ్ళీ యధాతథంగా నిర్మాణలు చేపట్టాలని సుధీర్ రెడ్డి మంత్రి గారిని కోరడం జరిగింది. అలాగే జీ.హెచ్.ఏం.సీ.ఆస్తిపన్ను అవకతవకలపై తక్షణ చర్య కోసం అభ్యర్థన చేయడం జరిగింది. దానిలో భాగంగా కొంతమంది జీ.హెచ్.ఏం.సీ.క్షేత్ర స్థాయి సిబ్బంది మరియు పన్ను తనిఖీదారులు ఆస్తి పన్ను వసూలులో జరుగుతున్న కొన్ని తీవ్రమైన అవకతవకలను వారి దృష్టికి తీసుకోచ్చారు. కొందరు ప్రజలకు అనవసరమైన ఇబ్బందులను కలిగిస్తున్నారు అని వాటిని తక్షణమే పరిష్కరించాలి అని కోరారు.

నిబంధనలకు విరుద్ధంగా జీ.హెచ్.ఏం.సీ.సిబ్బంది గత మూడు సంవత్సరాలుగా ఆస్తి పన్ను బకాయిలను వసూలు చేస్తున్నారని గమనించబడింది. చాలా సందర్భాలలో, అదనంగా రెండు సంవత్సరాల బకాయిలను నగదు రూపంలో డిమాండ్ చేస్తున్నారు. ఫలితంగా అవినీతికి అవకాశం ఉంది. మరియు సాధారణ కుటుంబాలపై ఆర్థిక ఒత్తిడిని కలిగిస్తోంది. ఇంక భౌగోళిక సమాచార వ్యవస్థ ఆధారిత పన్ను స్లాబ్ వర్గీకరణ మూడు వర్గాలుగా తప్పు అని నిరూపించబడుతోంది. ఈ వ్యత్యాసాల కారణంగా చాలా మంది నివాసితులకు తప్పు లేదా పెంచిన పన్ను నోటీసులు అందాయి. ప్రామాణిక విధానాన్ని అనుసరించి చట్టవిరుద్ధమైన డిమాండ్లతో భారం పడుతున్నారు. ఇది వ్యవస్థపై అపనమ్మకాన్ని సృష్టిస్తోంది. ఈ క్రమరహిత పద్ధతులు అనేక ప్రాంతాలలో విస్తృతమైన ఫిర్యాదులకు దారితీశాయి. కావున మీరు జోక్యం చేసుకోవలని కోరడం జరుగుతుంది అని అన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ హాస్పిటల్ ప్రాంగణంలో రద్దు అయిన వాటి వివరాల కోసం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గారితో ఫోన్లో మాట్లాడడం జరిగింది. సాధ్యాసాధ్యాలు పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే జీ.హెచ్.ఏం.సీ.టాక్స్ విషయంలో అధికారులతో చర్చించి ఎవరికి అన్యాయం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. దానికి సుధీర్ రెడ్డి మంత్రి గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్ రెడ్డి, సామ తిరుమల రెడ్డి, జిట్టా రాజశేఖర్ రెడ్డి, జిన్నారం విఠల్ రెడ్డి, తోట మహేష్ యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, టంగుటూరి నాగరాజు, జక్కిడి రఘువీర్ రెడ్డి, నాగలక్ష్మి, యాదగిరి ముదిరాజ్, జయశ్రీ, గట్టు శ్రీను, రమణారెడ్డి, వెంకటేష్, లక్ష్మణ్ చారి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ప్రభుత్వమే ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

**రామన్నపేట, నవంబర్ 23(వార్త వేదిక సూర్య):**
గుడిసెల్లో కాలమేల్లాదీస్తున్న నిరుపేదలు అందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేసి ఇల్లు కట్టుకునే స్తోమత లేనివారికి ప్రభుత్వమే ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మునిపంపుల గ్రామ పరిధిలో ఉన్న బోటిమీద గూడెంలో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటికి కుటుంబ సర్వే నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని బోటిమీదగూడెంలో సంచార వెనుకబడిన వర్గాల ప్రజలు గత దశాబ్దాల కాలంగా అభివృద్ధికి నోచుకోక వెనుకబాటులో ఉంటూ గుడిసెలు వేసుకొని కాలమెల్ల దీస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లు పాక్షికంగా మంజూరు అయిన ఇంకా కొన్ని కుటుంబాలు గుడిసెల్లోనే కాలం వెళ్లదీస్తున్నాయని. వానకు వణుకుతూ చలికి తడుస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అత్యంత నిరుపేదలు కావడంతో ఇంటి నిర్మాణానికి ముందు చేతి నుండి ఖర్చు పెట్టుకునే ఆర్థిక స్తోమత కూడా లేక అప్పుల పాలు అవుతున్నారన్నారు. ప్రభుత్వమే ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మునిపంపుల నుండి లక్ష్మాపురం వరకు రోడ్డు లేక వర్షా కాలంలో కనీసం నడవలేని పరిస్థితిలో ఉందని అనేక మార్లు విన్నవించినా ప్రభుత్వం చొరవ చూపడం లేదన్నారు.దశాబ్దాలుగా ప్రజలు ఇబ్బంది పడుతున్నా శిలాఫలకం వేశారు తప్ప రోడ్డు మాత్రం వేయలేదని వెంటనే రోడ్డు నిర్మాణం చేయాలని అన్నారు. మంచినీటి



సౌకర్యం,డ్రైనేజీలు లేక వీధిలైట్లు సక్రమంగా వెలగక, చెరువు పరిసర ప్రాంతం కావడంతో ప్రతినిత్యం పాములతో ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు.

వెంటనే బోటిమీదిగూడెంలో నెలకొన్న మౌలిక సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ యంత్రాంగం కృషి చేసి సమస్య పరిష్కారం చూపాలని అన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి నూతనంగా పెన్షన్లు రాక వృద్ధులు,వికలాంగులు, వితంతువులు ఇబ్బంది పడుతున్నారని వెంటనే సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ యంత్రాంగం చదవచ్చుపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కమిటీ సభ్యుడు త మండల కమిటీ సభ్యుడు తొలుపునూరి శ్రీనివాస్, శాఖ కార్యదర్శి తాళ్లపల్లి జితేందర్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్, నాయకులు తొలుపునూరి చంద్రశేఖర్, ఉంద్రాతి నరసింహ, బూడిద బిక్షం,గునుగుంట్ల సత్యనారాయణ,మేడి భాషయ్య, శిరీషాల యాదగిరి, జోగుల సాయి కుమార్, పోగుల ఉపేందర్,ఉయ్యాల శ్రీనివాస్, కానుకుంట్ల ఉప్పలయ్య,బూడిద నర్సింహా,ఎండీ ఖలిమోద్దీన్,బూడిద ఆదిత్య, మేకల రవి, మేకల మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

# విధేయతకు దక్కిన గౌరవం...

## బిర్ల ఐలన్న కాంగ్రెస్ డిసిసిబి అధ్యక్ష పదవిపై హర్షం వ్యక్తంచేస్తున్న మాజీ కో ఆప్షన్...

**గుండాల, నవంబర్ 23(వార్త వేదిక సూర్య):**
యాదాద్రి జిల్లా డిసిసిబి కాంగ్రెస్ అధ్యక్ష పదవి కాంగ్రెస్ పార్టీ వీర విధేయుడు బిర్ల ఐలన్నకి వరించడం చాలా సంతోషం.బిర్ల ఐలన్న గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీలో చురుకైన నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు.కాంగ్రెస్ పార్టీలో అందరూ నాయకులతో సన్నిహిత సంబంధాలు కలిగి మంచి పేరు తెచ్చుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ పార్టీ కోసం యాదాద్రిలో అవిశ్రాంతంగా పనిచేశారు. గత ప్రభుత్వం హయాంలో అనేక నిర్బంధాలను ఎదుర్కొన్న చరిత్ర ఉంది.
గతంలో ఆయన డివిజన్లో ప్రతి ఇంటికి తిరుగుతూ సమస్యలను పరిష్కరిస్తూ, కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తున్నారు. గతంలోనూ పార్టీలో వివిధ పదవులు నిర్వర్తించి, కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలలో తన వంతు కృషి చేశారు. కాంగ్రెస్ పార్టీ పట్ల నిబద్ధత గల పేరు తెచ్చుకున్న యాదాద్రి జిల్లాలోని కాంగ్రెస్ అధ్యక్ష పదవి రావడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చేయడంలో తన వంతు కృషి చేయడంతో




పాటు,యాదాద్రి జిల్లాలోని కాంగ్రెస్ పార్టీని తిరుగులేని శక్తిగా నడిపేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తారని సుద్దాల కాంగ్రెస్ పార్టీ మాజీ కో ఆప్షన్ నెంబర్ దంతురి మల్లయ్య గౌడ్ తెలిపారు.

# మహ పడిపూజలో అయ్యప్ప స్వాములు హజరు కావాలి

## గురుస్వామి బాస్కరుని రఘునాధరాజు

**మోటకొండూర్, నవంబర్ 23 (వార్త వేదిక సూర్య):**
నేడు యాదగిరి గుట్ట బీర్ల నిలయంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే అయ్యప్ప మహ పడిపూజలో అయ్యప్ప స్వాములు ఎక్కువ మొత్తంలో పాల్గొని విజయవంతం చేయాలని 35 వ పాదం గురుస్వామి బాస్కరుని రఘునాధరాజు కోరారు.పడి పూజ అనంతరం బిక్ష ఉంటుందని యాదగిరి గుట్ట పరిసర ప్రాంతాల్లో ఉన్న భక్తులందరూ హజరవ్వాలని రఘునాథరాజు కోరారు.



# ఘనంగా ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

**మోత్కూరు, నవంబర్ 23 (వార్తా వేదిక సూర్య):**
గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడంలో నిరంతరం కృషి చేసిన జ్ఞానయోధ పేద విద్యార్థులకు విద్యా విప్లవ పితామహుడు , జ్ఞాన జ్యోతి డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన సందర్భంగా మోత్కూరులో స్వేరో నెట్వర్క్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నాడు అంబేద్కర్



చౌరస్తా వద్ద కేక్ కట్ చేశారు. అనంతరం స్వేరోస్ టెన్ కమాండ్మెంట్ చదివి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా స్వేరోస్ నెట్వర్క్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ ఎస్ మహేందర్ నాథ్, జిల్లా అధ్యక్షుడు ఎర్రవెల్లి నర్సయ్యలు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలకు కార్యదర్శిగా పనిచేసిన సమయంలో రిటైర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ పేద విద్యార్థుల కోసం నిరంతరం కృషి చేశారని తెలిపారు. మాజీ ఎంపిటిసి సభ్యురాలు ఎర్రవెల్లి పద్మ మాట్లాడుతూ ప్రస్తుతం యువత గంజాయి డ్రగ్ మత్తు పదార్థాలు, పానీయాలకు అలవాటు పడుతున్నారని వాటికి దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.పి ఎల్ జిల్లా మాజీ అధ్యక్షులు తొంట భాస్కర్, స్వేరో నెట్వర్క్ జిల్లా ఉపాధ్యక్షులు బాలెంల నరేష్,



జిల్లా నాయకులు యాదగిరి, మండల కార్యదర్శి మెంట రాజు, మండల నాయకులు బందెల శ్రీను,ఎర్రబెల్లి ప్రత్యూష ఎర్రవెల్లి మహేష్ , గజ్జెల్లి వినోద్, వడ్డేపల్లి జగన్ ఎర్రవల్లి పల్లవి లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**ఆత్మకూరు (ఎం), నవంబర్ 23 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రం లోని గ్రామ పంచాయతీ కళ్యాణ మండపంలో ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యులు బీర్ల



ఐలయ్య.. ఈ సమావేశంలో మాహిళా కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ బంద్రు శోభారాణి,డిఆర్డిఓ నాగిరెడ్డి,డీపీఎం రవీందర్,మార్కెట్ చైర్మన్ విమల,తహశీల్దార్ లావణ్య,జిల్లా సమాఖ్య కార్యదర్శి రచ్చ పల్లవి, మండల ఏపీఎం, సీసీ లు, వివిధ గ్రామ సంఘాల అధ్యక్షురాల్లు, మహిళ సంఘాల సభ్యులు, యంఎన్ సిబ్బంది, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# మాండ్ర పర్వతాలు సేవలు చిరస్మరణీయం

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జాహంగీర్



**మోత్కూరు, నవంబర్ 23 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో సిపిఎం మండల సీనియర్ నాయకులు మాండ్ర పర్వతాలు ఆదివారం నాడు అకాల మృతి చెందారు. పర్వతాలు పార్థివదేహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.డి. జాహంగీర్ ఎర్ర జెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం జాహంగీర్ విలేఖరులతో మాట్లాడుతూ పర్వతాలు పేద, ప్రజల కోసం భూస్వాముల ఆగడాలను ఎదిరించి కష్టజీవుల పక్షాన పోరాడిన నాయకుడని పేర్కొన్నారు. భూమి కోసం భుక్తి కోసం నాడు జరిగిన పోరాటంలో పేదల పక్షాన నిలబడి భూపంపిణిలో గ్రామ అభివృద్ధి కోసం కామ్రేడ్ పర్వతాలు చేసిన కృషి మరువలేమని అన్నారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం అంకితబావంతో తుది శ్వాస వరకు సిపిఎం పార్టీలో పనిచేసిన నాయకుడు పర్వతాలు అని ఆయన సేవలను కొనియాడారు. ఆనాడు భూస్వాములు పెత్తందారులు, నైజాం నవాబులకు వ్యతిరేకంగా మహోన్నత మైన ఉద్యమాల ద్వారా అనేక గ్రామాలు, వ్యతిరేకంగా ఎదురొడ్డి, వెట్టిచాకిరి నుండి విముక్తి చేయడమే కాకుండా, వేలాది ఎకరాల భూమి పంచిన వీర చరిత్ర, కమ్యూనిస్టులకు, మాత్రమే ఉందని అన్నారు.. పేదల కష్టాలు, దోపిడీ, ఉన్నంత వరకు, కార్మిక, కర్షక, రైతు, ప్రజా సమస్యలపై వామ పక్షాలు ఉద్యమాలు చేస్తూనే ఉంటాయని అన్నారు. తమ పోరాటాల ద్వారానే పేదల సంక్షేమ పథకాలతో పాటు వారి బ్రతుకులు మారుతాయని తెలిపారు.. పేదల ప్రజల పక్షాన నిరంతర కృషి చేసిన పర్వతాలు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వ్యవసాయ కార్మిక సంఘం రాచకొండ రాములమ్మ, మండల కమిటీ సభ్యులు సిపిఎం గ్రామ శాఖ, కార్యదర్శి చింతల కృష్ణారెడ్డి, మెతుకు అంజయ్య,, కొంపల్లి గంగయ్య,, కందుకూరి నర్సింహ్మా , మాండ్ర చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కేహెచ్ఆర్ ఫౌండేషన్ తరపున అయ్యప్ప స్వామి విగ్రహం,18 పడిమెట్లను అందజేత



**ఆత్మకూరు (ఎం), నవంబర్ 23(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లేపహడ్ గ్రామానికి చెందిన అయ్యప్ప స్వామి భక్తులకు కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హారదీప్ రెడ్డి సహకారంతో అయ్యప్ప స్వామి విగ్రహం ,18 పడిమెట్లను అందజేశారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, పల్లేపహడ్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాలె మల్లేష్,మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి శంకరయ్య,అయ్యప్ప స్వాములు, చెన్నూరు చందు,చెన్నూరు రాజు, ముద్దసాని వంశీ, ఆకుల పర్శరాములు,ఆకుల నవీన్, గోవింద్, గణేష్, గ్రామ సెక్రటరీ జనరల్ కొత్తపల్లి పెంటయ్య, కొత్తపల్లి నర్సయ్య, ఆకుల వెంకయ్య, మాజీ వార్డ్ మెంబర్స్ వద్దెబోయిన సుధాకర్, గజ్జెల్లి పర్శరాములు,బీఆరెస్వి మండల సెక్రటరీ జనరల్ గజ్జెల్లి మహేష్, కొత్తపల్లి అశోక్,గజ్జెల్లి కుమార్, గజ్జెల్లి యాదగిరి, గజ్జెల్లి జానీ,లక్కర్స్ రమేష్,కాలే సురేష్, మామిడి గోపాల్, గజ్జెల్లి స్వామి, బోడపాడ్ల మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ఇంటింటికి ఇందిరమ్మ చీర

### - టీపీసీసీ నాయకులు బట్టు జగన్ యాదవ్

**నాంపల్లి, నవంబర్ 23(వార్త వేదిక సూర్య):** నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం తెలంగాణ ప్రజ ప్రభుత్వం ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీర పథకం లో భాగంగా నాంపల్లి మండలం రెవల్లి గ్రామంలో గ్రామ కార్యదర్శి సుధాకర్ ఇందిరమ్మ చీరల పంపిణీ పథకంను ప్రారంబించారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ నాయకులు బట్టు జగన్ యాదవ్ గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీర పంపిణి చేయడం మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి,కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు ఇందిరమ్మ ఉక్కు సంకల్పం ప్రతి మహిళలో ఉండాలని, ప్రతి మహిళ మహిళా సంఘాలలో చేరి ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాలతో ఆర్థికంగా అభివృధి చెందాలని, మద్యపాన నిషేధం లో మహిళలు ముందుండి మద్యంను అరికట్టాలని కోరారు. తెలంగాణలో చీరల పంపిణీ కార్యక్రమం ద్వారా మహిళలు ఎంతో సంతోషంగా ఉన్నారని, ఒక కుటుంబంలో మహిళ సంతోషంగా ఉంటే ఆ కుటుంబం సభ్యులు అందరూ సంతోషంగా ఉంటారని తెలంగాణ ప్రభుత్వం అందరి సంతోషాన్ని ఎల్లప్పుడూ కోరుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటయ్య, జైపాల్ రెడ్డి,మహిళా సంఘం నాయకురాలు శ్రీలత, పద్మ, మేకల లింగమ్మ, భాగ్యమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల రాములు పి.మల్లేష్, హరిక్రిష్ణ మేకల వెంకటేష్, శివలింగం తదితరులు పాల్గొన్నారు.

# వేగవంతమైన న్యాయం అందించడంలో మధ్యవర్తిత్వం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది



**నల్లగొండ,నవంబర్ 23(వార్త వేదిక సూర్య):** న్యాయవ్యవస్థలో కేసుల భారాన్ని తగ్గించి వేగవంతమైన న్యాయం అందించడంలో మధ్యవర్తిత్వం (మెడియేషన్) ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని హైకోర్టు జడ్జ్ జస్టిస్ కె.లక్ష్మణ్ అన్నారు. ఆదివారం ఆయన నల్లగొండ జిల్లా, మహాత్మా గాంధీ యూనివర్సిటీలో జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా న్యాయవాదులను ఉద్దేశించి మధ్యవర్తిత్వం పై 5 రోజులపాటు నిర్వహించే శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన న్యాయవాదులను ఉద్దేశించి మాట్లాడుతూ.. నేటి సమాజంలో కుటుంబ విభేదాలు, ఆస్తి వివాదాలు, వాణిజ్య కేసులు, చిన్నచిన్న వ్యక్తిగత సమస్యల కేసులను మర్దవర్తిత్వం ద్వారా పరిష్కరించగలిగే అవకాశం విస్తరించిందని అన్నారు. కోర్టులలో పెరిగిన కేసులను పూర్తిస్థాయిలో విచారణ చేయడానికి సమయం ఎక్కువగా పడుతుందని, అయితే మధ్యవర్తితం ద్వారా ప్రజలు కోర్టు బయటే పరస్పర అంగీకారంతో త్వరగా సమస్యలు పరిష్కరించవచ్చని, ఇది సంబంధాలను కాపాడే సమయం ఆదా చేయడమే కాకుండా, తక్కువ వ్యయంతో అందించే పద్ధతి అని, మధ్యవర్తిత్వంలోని ప్రధాన లక్ష్యం వివాదంలో గెలుపు ఓటమి కాదని పరస్పరం అర్థం చేసుకోవడం మరియు పరిష్కారం కనుక్కోవడమని అన్నారు. మర్దవర్తిత్వం న్యాయస్థానానికి బలం అని అన్నారు. న్యాయవాదులు శిక్షణతరగతులను సద్వినియోగం చేసుకోవాలనీ, నైపుణ్యం కలిగిన శిక్షకులు ఉన్నారని, వారు చెప్పే అంశాలను ప్రతిదీ నోట్ చేసుకోవాలని, కేసులను త్వరగా పరిష్కారం అయ్యేలా చొరవ చూపాలని కోరారు. అంతకుముందు మహాత్మ గాంధీ యూనివర్సిటీలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, ఆర్డీవో వై. అశోక్ రెడ్డిలు హైకోర్టు జడ్జికి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మెంబర్ సెక్రటరీ తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీడైరెక్టర్ మీడియేషన్ అండ్ అబ్జర్వేషన్ సెంటర్ హైదరాబాద్ సిహెచ్ పంచాక్షరి, నల్గొండ జిల్లా జడ్జి కవిత, యాదాద్రి జిల్లా జడ్జి జయరాజు పురుషోత్తం, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి నల్లగొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనంత రెడ్డి,జిపి నాంపల్లి నరసింహ, న్యాయవాదులు ,తదితరులు హాజరైయ్యారు.

# హాస్పిటల్ కార్మికుల పెండింగ్ వేతనాలు, పీఎఫ్ వెంటనే చెల్లించాలి




**నల్లగొండ,నవంబర్ 23(వార్త వేదిక సూర్య):** నల్లగొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ గార్డ్ కార్మికులు పెండింగ్ వేతనాలు పిఎఫ్ వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, సి ఐ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. భూపాల్ డిమాండ్ చేశారు. గత మూడు రోజులుగా ఆసుపత్రి కార్మికులు విధులు బహిష్కరించి ఆందోళన చేస్తున్న సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా తీసుకున్న 70 మందికి గత నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం పాత వారికి పీఎఫ్ ఈఎస్ఐ కోసం వేతనాల నుండి కటింగ్ చేసినప్పటికీ వారి ఖాతాలలో జమ చేయకుండా టెక్నికల్ సమస్య పేరుతో కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఏ వన్ ఏజెన్సీ వచ్చినప్పటి నుంచి ఆసుపత్రి కార్మికుల సమస్యలు పెరిగాయని ఆరోపించారు. వేతనాలు పిఎఫ్ లు కట్టకుండా కాలయాపన చేస్తూ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఎన్నిసార్లు నిరసన కార్యక్రమాలు మెమొరండాలు ఇచ్చిన సరిగా స్పందించకపోవడం వల్ల తప్పనిసరి పరిస్థితులలో నిరవధిక ఆందోళన చేపట్టవలసి వచ్చింది అని వారన్నారు. కాంట్రాక్టర్ కాలపరమితి ముగిసిందని పిఎఫ్ కట్టకుండా పోతే అధికారులే నైతిక బాధ్యత వహించాలని అన్నారు. నిరుపేద కుటుంబాల చెందిన కార్మికులు నాలుగు నెలలుగా జీతాలు లేకుండా ఏ విధంగా బతకాలని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కాంట్రాక్టర్ అధికారులు స్పందించి పెండింగ్ జీతాలు చెల్లించాలని పిఎఫ్ క్లియర్ చేయాలని వారు కోరారు. పెండింగ్ జీతాలు పిఎఫ్ చెల్లించకపోతే ఆందోళన మరింత తీవ్రతరం చేస్తామని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ, నాయకులు ఎండి సలీం, డి సత్తయ్య హాస్పిటల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు యాదగిరి, వెంకన్న, సైదులు, నాగరాజు, భాస్కర్ భాగ్యమ్మ నిర్మల లలిత నాగమణి, కవిత ఉషమ్మ యాదమ్మ స్వాతి అజీమ్, ధనమ్మ పార్వతమ్మ ఏ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.






# బిసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మెన్‌గా చంద్రశేఖర్ గౌడ్ నియామకం

**మోత్కూరు, నవంబర్ 23 (వార్తా వేదిక సూర్య):** బీసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మెన్ గా ఉమ్మడి మోత్కూరు మండలం చౌళ్ళ రామారం గ్రామానికి చెందిన (తెలంగాణ ఉద్యమకారుడు) అనంతుల చంద్రశేఖర్ గౌడ్ నియమితులయ్యారు. ఆదివారం నాడు ఈ నియామకాన్ని బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా నియమక పత్రాన్ని అందుకున్నట్లు చంద్రశేఖర్ గౌడ్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ లలో అన్ని కులాలను కలుపుకొని ఢిల్లీ నుంచి ఢిల్లీ దాకా బీసీలకు చట్టసభలలో రావాల్సిన వాట కోసం ఉద్యమాలు చేపట్టనున్నట్లు చెప్పారు.రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీలు ఏదైనా బీసీలు ఐక్యమత్యంతో ఉండి రాజ్యాధికారం ప్రయాణించాలని చంద్రశేఖర్ గౌడ్ కోరారు. తెలంగాణ ఉద్యమంలో తన సేవలను గుర్తించి రాష్ట్ర బీసీ జేఏసీ వైస్ చైర్మన్ నియమించిన రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ , వర్కింగ్ అధ్యక్షులు గుజ్జ కృష్ణ, రాష్ట్ర బీసీ సంఘం సీనియర్ నాయకులు కుల్కచర్ల శ్రీనివాస్ లకు చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.

# లాటరీ పద్ధతిలో వార్డు రిజర్వేషన్లు ఖరారు

**మోత్కూరు, నవంబర్ 23 (వార్తా వేదిక సూర్య):** మండలంలోని గ్రామపంచాయతీలో ఉన్న వార్డులకు మండల అఖిలపక్ష నాయకుల సమక్షంలో లాటరీ పద్ధతిలో రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు ఎంపీడీవో బాలాజీ తెలిపారు.



ఆదివారం నాడు ఎంపీడీవో కార్యాలయంలో వార్డుల రిజర్వేషన్ల పై ఆయన ఒక ప్రకటనలో వివరించారు. మండలంలోని 10 గ్రామపంచాయతీలకు సంబంధించి మొత్తం 88 వార్డులకు ఎస్సీలకు 20, బీసీలకు 24, జనరల్ కేటగిరి లకు 44 కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో అఖిలపక్ష నాయకులు వంగాల సత్యనారాయణ, బోయిని ఉప్పలయ్య, గనగాని రాజేష్, కురిమేటి యాదయ్య, మహేశ్వరం సోమయ్య, లక్ష్మీ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇడెం స్వరూప సేవా సంస్థ సేవలు అభినందనీయం

### వెల్లంకి తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి

**రామన్నపేట, నవంబర్ 23(వార్త వేదిక సూర్య):** రామన్నపేట మండల పరిధిలోని వెల్లంకి గ్రామంలో ఇడెం స్వరూప స్మారక సేవా సంస్థ పేద ప్రజలకు చేస్తున్న సేవలు అభినందనీయమని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,వెల్లంకి తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు గ్రామంలో సంస్థ అధ్యక్షులు ఇడెం రాధా శ్రీనివాస్ రెండు లక్షల




రూపాయలతో సమకూర్చిన ప్యూరిఫైడ్ 20 లీటర్ల సామర్థ్యం కలిగిన డ్రింకింగ్ వాటర్ క్యాన్లను ముఖ్యఅతిథిగా హాజరై ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇడెం స్వరూప సేవా సంస్థ అధ్యక్షులు ఇడెం రాధా శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కొరకు,గ్రామ పేద ప్రజల కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పన్నాల వెంకటేశం, కార్యదర్శి పిట్ట మహేందర్ రెడ్డి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడ్ల నరేందర్ రెడ్డి, ఎడ్ల కృష్ణారెడ్డి, తలారి నరసింహ, గంజి రంగయ్య, సండ్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## జనహృదయ నేత రమావత్ రవింద్ర కుమార్ నాయక్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేతావత్ భిల్యా నాయక్

**దేవరకొండ, నవంబర్ 23(వార్త వేదిక సూర్య):** బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ ని హైదరాబాద్ లోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ ఈ కార్యక్రమంలో మోతిరాం నాయక్, జైపాల్ నాయక్,రమెష్,అంజి పాల్గొన్నారు

## వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్


**దేవరకొండ, నవంబర్ 23(వార్త వేదిక సూర్య):** ఆదివారం హైదరాబాద్, ఇంజాపూర్ వద్ద వి ఎం ఆర్ కన్వెన్షన్ హాల్లో డిండి మండలానికి చెందిన వంగాల కుసుమలత



– రాఘవరెడ్డి గార్ల కుమార్తె యొక్క వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వాదించి, శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్.. ఈ కార్యక్రమంలో డిండి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, బంధువులు పాల్గొన్నారు

## నూతన వధూవరులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ సభ్యులు డాక్టర్ దుదిపాల వేణుధర్ రెడ్డి

**దేవరకొండ, నవంబర్ 23(వార్త వేదిక సూర్య):** కొండమల్లేపల్లీ మండల పరిధిలో చింతకుంట్ల గ్రామానికి చెందిన నరసింహ గౌడ్ గారి కుమారుడు సైదులు గౌడ్ & సౌజన్య గార్ల వివాహ మహోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం రోజు కొండ మల్లెపల్లిలో గల దేవరకొండ రోడ్డులో గల జానప్రియ గార్డెన్‌లో జరిగిన వివాహ




వేడుక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ సభ్యులు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి వారితో సీఎం మదర్, మాధాగోని సతీష్, మాధగోని ఆంజనేయులు, మాధగోని సైదులు, ఏకుల వినోద్, దాసరి శంకరయ్య, కుంభం కేశవ్‌లు కాలాగోని వెంకటయ్య, కాలాగోని సైదులు, నగేష్, నరేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు

## నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు డాక్టర్ వేణుధర్ రెడ్డి, ఏవీ రెడ్డి

**పి ఎ పల్లి, నవంబర్ 23(వార్త వేదిక సూర్య):** ఆదివారం పి ఎ పల్లి (మండలం) గ్రామానికి చేందిన కుడికిళ్ళ శ్రీను గార్ల కుమార్తె కుమారులకు ఆశీర్వధించి న టీపీసీసీ సభ్యులు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి ,మరియు నల్గొండ జిల్లా ఫ్లోర్



లీడర్ శోభరణి ఏవీ రెడ్డి.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, పాల్గొన్నారు



**వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సూర్య హాస్పటల్ ఎండి కాంగ్రెస్ పార్టీ నలగొండ జిల్లా నాయకులు డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి**

# బీసీ శాంతియుత ర్యాలీని విజయవంతం చేయండి

**- ఏరుకొండ రాము**

**దేవరకొండ, నవంబర్ 23(వార్త వేదిక సూర్య):** సోమవారం కొండ మల్లేపల్లి పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే టటువంటి శాంతియుత నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని కుమ్మర శాలివాహన సంఘం మండల కన్వీనర్,బీసీ సంఘం నాయకులు ఏరుకొండ రాము అన్నారు.ఆయన ఈ సందర్భంగా ఆదివారం మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వాలు అధికారికంగా బీసీ రిజర్వేషన్ 42% పూర్తికాక ముందే ప్రస్తుతం స్థానిక ఎన్నికలకు పోవడం బాధాకరమన్నారు. నోటిఫికేషన్ రద్దుచేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అధికారికంగా అమలు చేసిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కొండమల్లేపల్లిలో సోమవారం శాంతియుతంగా నిరసన ర్యాలీని చేపట్టినట్టు ఆయన పేర్కొన్నారు.



ఈ ర్యాలీలో బీసీ సంఘం నాయకులు ప్రతినిధులు పార్టీలకు అతీతంగా నిరసన ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరాడు. ఈ ర్యాలీకి ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నాయకులు కూడా మద్దతు తెలపాల్సిందిగా కోరారు. ర్యాలీకి ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ తో పాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు.ప్రభుత్వాలు ఇదే ధోరణితో పోతూ బీసీలకు అన్యాయం చేయాలని చూస్తే బీసీ ఓటు బ్యాంకు గా మారి తమ బీసీ ప్రతినిధులను గెలిపించుకోవాలని ఆయన సూచించారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో కూడా విడుదల చేసింది. అయితే రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు కోర్టులో కేసు వేసి రాకుండా చేసిన విషయం తెలిసిందే.ఇదే అదునుగా బీసీలు అంతా ఏకమై చట్టసభలలో 42 శాతం రిజర్వేషన్ను సాధించే వరకు కలిసికట్టుగా పోరాడాలని సూచించారు





# కొత్తబావి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ

**దేవరకొండ, నవంబర్ 23(వార్త వేదిక సూర్య):**
కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొత్తబావి గ్రామంలో ఆదివారం ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని దేవరకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ సూచన మేరకు స్థానిక నాయకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో మహిళలకు నాశిరకం చీరలు ఇవ్వడంతో ప్రభుత్వ ధనం వృధా అయిందని ఆరోపించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నాణ్యమైన, అందమైన చీరలను మహిళలకు అందిస్తుందని గర్వంగా చెప్పుకున్నారు.

మహిళలు వీరనారీమణులుగా ప్రతి రంగంలో ముందుం టున్నారని, ప్రజా ప్రభుత్వంలో మహిళలకు మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఒక ఇల్లు చక్కబడాలన్న,ఒక గ్రామం అభివృద్ధి చెందాలన్నా, ఒక రాష్ట్రం,ఒక దేశం అభివృద్ధి చెందాలన్నా మహిళల పాత్ర ఎంతో ఉంటుందని ఉన్నారు. ప్రస్తుతం ఏ రంగంలో చూసినా మహిళలదేపై చేయి ఉందని ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు రామవత్ రాణి రాజు నాయక్,పిల్లి రామస్వామి, నాయకులు ఏరుకొండ రాము, పిల్లి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి బత్తిని నరసింహులు గౌడ్, వి వో ఏ ఏరుకొండ లలిత,పిల్లి నిరంజన్, పద్మ, మంజుల,మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.





# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ జన్మదిన వేడుకలు

### పాల్గొని కేక్ కట్ చేసిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

**దేవరకొండ, నవంబర్ 23(వార్త వేదిక సూర్య):**
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బంజారా ముద్దుబిడ్డ, నిస్వార్థపరుడు, నిత్యం ప్రజల్లో ఉండే ప్రజా సేవకులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆదివారం దేవరకొండ పట్టణంలోని కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి,బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు,బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ,దండేకర్ ప్రసాద్,రమావత్ రమేష్, కేతావత్ శంకర్,జనీబాబా,పొట్ట మధు,ఆఫ్రోజ్,జమిర్ బాబా, ముదిగొండ హరిదాస్ ,సుధాకర్,నేనావత్ నాగార్జున్, జంగయ్య,వాడిత్య గణేష్, ప్రశాంత్, విక్కి,పాల్గొన్నారు





## హెల్త్ క్యాంప్ ప్రారంభించిన మాజీ ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత రవీందర్ రెడ్డి

**నాంపల్లి, నవంబర్ 23(వార్త వేదిక సూర్య):**
నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ యస్ ప్రవీణ్ కుమార్ గారి పుట్టిన రోజు సందర్భంగా నాంపల్లి మండలంలోని దామెర గ్రామంలో బి ఆర్ ఎస్ నాయకులు పుదరి సైదులు గారి ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్త్ క్యాంప్ ను నాంపల్లి మండల మాజీ ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత రవీందర్ రెడ్డి గారు రిబ్బన్ కట్ చేసి, హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తు ,యువత ఇలాంటి సేవ కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో పుదరి సైదులు,పెద్దిరెడ్డి యాదగిరి రెడ్డి,తల్లోజు నరసింహ చారి, పుదరి యాదయ్య పుదరి అంజన్ కుమార్, ,కోన్ రెడ్డి ఏడుకొండలు, పుదరి కృష్ణ,నక్క శ్రీనివాస్, తటబోయిన శంకర్,మండల నరసింహ, డాక్టర్లు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనారు .

# ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు పిపిసిఎస్ డాక్టర్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి

**దేవరకొండ, నవంబర్ 23(వార్త వేదిక సూర్య):**
కొండమల్లేపల్లి మండల పరిధిలో చింతకుట్ల గ్రామంలో ఆదివారం ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ.. ఈ కార్యక్రమాన్ని దేవరకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ సూచన మేరకు కొండమల్లేపల్లి మండల చింతకుంట్ల గ్రామంలో ఇందిరా డాక్టర్ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి వారితో మహిళ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు కంభంపాటి వెంకటమ్మ, సంఘ బంధం అధ్యక్షురాలు నాగమణి, సంఘం లీడర్ ఏకుల మల్లమ్మ,మరియు స్థానిక నాయకులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ సభ్యులు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మహిళలకు నాశిరకం చీరలు ఇవ్వడంతో ప్రభుత్వ ధనం వృధా అయిందని ఆరోపించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నాణ్యమైన, అందమైన చీరలను మహిళలకు అందిస్తుందని గర్వంగా చెప్పుకున్నారు. మహిళలు ప్రతి రంగంలో ముందుంటున్నారని, ప్రజా ప్రభుత్వంలో మహిళలకు మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు.

ఒక గ్రామం లో అభివృద్ధి చెందాలన్నా, ఒక రాష్ట్రం లో ఒక దేశం లో అభివృద్ధి చెందాలన్నా మహిళల పాత్ర ఎంతో ఉంటుందని



చెప్పారు. ప్రస్తుతం ఏ రంగంలో చూసినా మహిళలదే పై చేయి ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాము, కాలాగోని రమేష్, కొర్ర కోమియ, సీఎం మదర్, తదితరులు పాల్గొన్నారు











## లేబర్ కోడ్ అమలుకు ఇచ్చిన నోటిఫికేషన్ను
# వెంటనే ఉపసంహరించుకోవాలి


### ఎండి పాషా సిఐటియు జిల్లా కోశాధికారి ....

**చౌటుప్పల్, నవంబర్ 23 (వార్తా వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నాలుగు లేబర్ కోడ్ లా అమలు కోసం విడుదల చేసిన నోటిఫికేషన్ను ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా కోశాధికారి ఎండి పాషా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రోజున చౌటుప్పల్ మున్సిపల్టీలోని కొండూరు రోడ్డు చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్ ల రద్దు ను ఉపసంహరించుకోవాలని నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దేశ స్వతంత్రానికి పూర్వం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో కార్పొరేట్ యాజమాన్యాలకు మేలు చేసి నాలుగు లేబర్ కోడ్లను నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వస్తుందని వాటి అమలు కోసం నోటిఫికేషన్ విడుదల చేసిందని ప్రభుత్వం వెంటనే ఈ నోటిఫికేషన్ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ ప్రయోజనాల కోసం కార్మికుల శ్రమ గంటలకు పెంచుతూ, యూనియన్లు ఏర్పాటు చేసుకొని హక్కును ,సమ్మె చేసే హక్కును, ప్రశ్నార్థకం చేస్తూ, ఇలా అనేక అంశాలను యాజమానులు అనుకూలంగా పొందుపరిచి కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చే విధంగా లేబర్ కోడ్లను తీసుకొస్తున్నారని కార్మికులకు నష్టం చేసే విధంగా ఉన్నాయని వీటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో లేబర్ కోడ్ ల రద్దుకై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చీమకండ్ల శ్రీరాములు ,సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బత్తుల దాసు, కలకుంట్ల శివకుమార్, నాయకులు గజ్జల రాజు బాతురాజు రమేష్ చెరుకు అశోక్, పస్తం ఎల్లప్ప పురుగు రాములు ఊదరి గాలయ్య కొండపల్లి చిన్న రాములు, తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి చింతల భూపాల్ రెడ్డి
# ఆశయాలను సాధిస్తాం....

### సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గోశిక స్వామి

**చౌటుప్పల్, నవంబర్ 23 (వార్తా వేదిక సూర్య):**
చౌటుప్పల్లో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు స్థాపనలు భూపాల్ రెడ్డితో పాటు నేను నిర్మించడంలో పనిచేసే భూపాల్ రెడ్డికి చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ పదవ



వార్డు శాఖ నుండి ప్రవృత్తులు వెలిగించి నివాళులర్పిస్తూ ఆశయ సాధనకు కృషి చేస్తానని భూపాల్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గోశిక స్వామి మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ కందాల రంగారెడ్డి ఉద్యమ వారసుల్లాగా, అన్నదమ్ముల్లాగా ,అనేక నిర్బంధాలకు ఎదురొడ్డి పోరాడిన వాళ్ళమని అన్నారు. ఎర్రజెండా ను కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే వాళ్లమని చౌటుప్పల్ మున్సిపాలిటీలు సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, మున్సిపాలిటీ వైస్ చైర్మన్లుగా, ప్రజా సమస్యలపై పోరాడి సాధించిన చరిత్ర సిపిఎం పార్టీకి ఉన్నదని అన్నారు .ఇలా ప్రజా ప్రతినిధిగా పార్టీ నిర్మాణ నాయకుడిగా రెండు విధాలుగా రాణించిన వ్యక్తిగా ఈ ప్రాంతంలో చిరస్థాయి నాయకుడిగా నిలిచారని అన్నారు. ఈ ప్రాంత ఉద్యమాలకు ప్రజలకు దూరం అయిన ఆయన భౌతికంగా దూరం కావడం మనందరికీ తీరనిలోటని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి గోశిక కరుణాకర్, పదవ వార్డు కార్యదర్శి కందగట్ల ఆనంద్, సీనియర్ నాయకులు గుర్రం నరసింహ, గోశిక అంజయ్య ,జిల్లా శ్రీను, గుర్రం బాలయ్య, బొబ్బిలి మోహన్రావు, గ్రేగరి, రాజయ్య, తదితరులు పాల్గొనడం జరిగింది.

పదవీ విరమణ శుభాకాంక్షలు



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో ఉద్యోగులు
ఏవరైనా రిటైర్డ్ అవుతున్నారా ! అయితే వారికి మీరు
శుభాకాంక్షలు తెలుపాలనుకుంటున్నారా
మా వార్త వేదిక సూర్య దినపత్రిక
ద్వారా తెలియజేయగలరు.
పూర్తి వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
సెల్: 9985389183, 7386949183





# ప్రతి వ్యక్తి వయసుతో సంబంధం లేకుండా క్రీడలు ఆడాలి

- ర్యాంకుల కోసం తాపత్రయపడే తల్లిదండ్రుల ఆలోచన విధానం మారాలి
- ప్రతి విద్యార్థి ఆటల్లో రాణించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి
- ప్రతి విద్యార్థికి చదువుతోపాటు శారీరక దృఢత్వం మానసిక దృఢత్వం చాలా ముఖ్యం
- రాష్ట్ర స్థాయి కోకో క్రీడల ప్రారంభోత్సవంలో రాజ్ గోపాల్ రెడ్డి



**చౌటుప్పల్, నవంబర్ 23 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల క్రీడా సమాఖ్య యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 69వ పాఠశాల క్రీడా సమాఖ్య రాష్ట్ర స్థాయి కోకో క్రీడలను ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి తో





కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆదివారం ప్రారంభించారు. మును గోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ..అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల కోకో క్రీడాకారులతో గౌరవ వందనం స్వీకరించారు.. ప్రస్తుత సమాజంలో విద్యార్థుల తల్లిదండ్రులు ర్యాంకుల వేటలో పిల్లలపై విపరీతమైన మానసిక ఒత్తిడి తీసుకొస్తున్నారని క్రీడల విషయంలో అప్రోత్సాహం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. తల్లిదండ్రుల ఆలోచన విధానం మారాలని ర్యాంకుల కోసమే కాకుండా క్రీడల్లో రాణించే విధంగా తమ పిల్లల్ని ప్రోత్సహించాలని సూచించారు... వయసు తో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు ఆటలు ఆడాలని తద్వారా శారీరకంగా మానసికంగా దృఢంగా తయారవుతారని అన్నారు.. తద్వారా అనారోగ్యానికి గురికాకుండా మనల్ని మనమే కాపాడుకోవచ్చని తెలిపారు... కోకో క్రీడల్లో పాల్గొనే ప్రతి ఒక్క క్రీడాకారునికి అభినందనలు తెలిపారు.. పంతంగి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాత్రిపూట క్రీడల నిర్వహణకు విద్యుత్ దీపాల అవసరం ఉన్నాయని గౌరవ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే ఏర్పాటు చేస్తామన్నారు..








# గిస్మత్ ఇక జిస్మత్.. కుమారుడికి తండ్రి ప్రేమ కానుక

**హైదరాబాద్, నవంబర్ 23 (వార్తా వేదిక సూర్య):** ప్రఖ్యాత బ్రాండ్ గిస్మత్ ఇప్పుడు కొత్త గుర్తింపుతో జిస్మత్గా ముందుకు సాగుతున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ ప్రత్యేక మార్పు ఒక హృదయాన్నికదిలించే కారణంతో జరిగింది. ఈ రోజు ఆయన కుమారుడు జగద్వాజ యొక్క 2వ పుట్టినరోజు. ఆ సందర్భాన్ని గౌరవించేందుకు, ఆమీరపేట్ బ్రాంచ్ను నూతన బ్రాండ్ పేరు జిస్మత్గా ఆవిష్కరించారు. ఈ మార్పు వ్యాపారం మాత్రమే కాదు ౦ తండ్రి తన కుమారుడికి ఇచ్చిన ప్రేమ కానుక అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ధర్మ మహేష్ మాట్లాడుతూ.. “జిస్మత్ అనేది నా కుమారుడు జగద్వాజ మీదున్న ప్రేమతో పుట్టిన పేరు. ప్రతి బిర్యానీ ప్లేట్, ప్రతి కస్టమర్ చిరునవ్వు ౦ ఈ బంధం యొక్క ఆప్యాయతను మోసుకెళ్తాయి. మా రుచి, మా నాణ్యత, మా ఆప్యాయత ౦ ఈ కొత్త పేరుతో మరింత బలంగా పెరుగుతాయి.” దుబాయ్లో జరిగిన గామా అవార్డ్స్ లో ఉత్తమ డెబ్యూ నటుడిగా



అవార్డు గెలుచుకున్న తెలుగు హీరో ధర్మ మహేష్ ౦ సిందూరం, డ్రింకర్ సాయి వంటి చిత్రాల నటుడు ౦ ఈ రీబ్రాండింగ్ నాణ్యత, భావోద్వేగం, మరియు వారసత్వంతో కూడిన కొత్త దశ అని తెలిపారు. చట్టపరంగా మరియు వ్యాపారపరంగా, గిస్మత్ ట్రేడ్మార్క్కు ఏకైక హక్కుదారుడు ధర్మ మహేష్ గారేనని ట్రేడ్మార్క్ సర్టిఫికెట్లు గుర్తిస్తున్నాయి. సంవత్సరాల పాటు బ్రాండ్ను నిర్మించిన తర్వాత, ఇప్పుడు ఆయన అధికారికంగా జిస్మత్ పేరుకు పూర్తి మార్పును ప్రారంభించారు. ప్రస్తుతం గిస్మత్ పేరుతో నడుస్తున్న ప్రతి బ్రాంచ్ కూడా దశలవారీగా జిస్మత్ పేరుకు మారనున్నట్లు మేనేజ్మెంట్ ధృవీకరించింది. భావోద్వేగపరంగా ఈ మార్పు మరింత లోతుగా ఉంది. ధర్మ మహేష్ తన కుమారుడు జగద్వాజకు సంస్థ మొత్తం యాజమాన్యాన్ని అంకితం చేస్తున్నారు. ఆ యాజమాన్యం పూర్తిగా మారే వరకు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ నిర్వహణ మరియు విస్తరణను పర్యవేక్షించనుంది.

## కామారెడ్డి బీసీ డిక్లరేషన్ విడుదల చేసి
# ఎన్నికల్లో గెలిచి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

### చేసిన వాగ్దానాన్ని మరిచిపోయి బీసీల గొంతు కోసింది

### సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ బీసీ కమిషన్ మాజీ సభ్యులు జూలూరి గౌరశంకర్

**నారాయణపూర్, నవంబర్ 23 (వార్తా వేదిక సూర్య):** బి సి జె ఎ సి రాష్ట్ర కన్వీనర్ చిలకల శ్రీనివాస్ యాదవ్,బీసీ రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్, బీసీ విద్యార్థి జిల్లా అధ్యక్షుడు ఉప్పల మధు యాదవ్, బీసీ యువజన విభాగం గూడూరు భాస్కర్ గౌడ్, మండల అధ్యక్షుడు ఆదిమల్ల శంకర్, మండల ప్రచార కమిటీ అధ్య క్షుడు జోర్రిగల యెల్లెష్ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తానని ఇప్పటిదాకా కాంగ్రెస్ చెప్పింది బూటకమని బీసీ సమాజమంతా ఆలోచనలో మునిగిపోయారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 46 ను వెనక్కు తీసుకోవాలని నిరసన తెలియజేస్తూ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు ఆదివారం యాదాద్రి జిల్లా చౌటుప్పల్లో బీసీ కార్యాలయంలో జీవో 46 ప్రతులను జూలూరు శంకర్ గౌడ్ ,రాష్ట్ర కన్వీనర్ చిలకల శ్రీనివాస యాదవ్ అధ్వర్యములో ,ఆదిమూలం శంకర్,జోర్రిగల యెల్లేష్ దగ్ధం చేశారు.

ఈ సందర్భంగా జూలూరీ గౌరీ శంకర్ ,చిలకల శ్రీనివాస యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు కోట్లకు పైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం మాట మార్చి పాత పద్ధతిలోనే రిజర్వేషన్లను ఇవ్వటం బీసీలను మల్ల ఒక్కసారి ఘోరంగా మోసగించినట్లేనని తెలిపారు. వచ్చే మార్చిలోగా పంచాయతీ ఎన్నికలు జరగకపోతే మూడు వేల కోట్ల రూపాయలు



కేంద్రం నుంచి రావని ఎన్నికలు జరపడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. 3000 కోట్ల కోసం 2 కోట్లకు పైబడి ఉన్న బీసీల ఆకాంక్షలను పక్కన పడేయటం దారుణమైన అన్యాయమని ధ్వజమెత్తారు. ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా 42% రిజర్వేషన్ల అమలు కోసం జీవో 9 ని విడుదల చేసి తిరిగి ఆ ప్రభుత్వమే ఆ జీవోను పక్కనపడేసి తిరిగి జీవో 46 ను విడుదల చేయటం బీసీల ఆశలను వమ్ము చేయటం అని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా కాంగ్రెస్ పార్టీ బిక్షగా ఇచ్చే సర్పంచ్ సీట్లను బీసీ సమాజం ఒప్పుకోదన్నారు. బీసీలకు తమకు న్యాయబద్ధంగా రావాల్సిన హక్కులను బీసీలు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. బీసీలు ఇక మోసపోవడానికి సిద్ధంగా లేరన్న విషయాన్ని పాలకులు



గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు.

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో చౌటప్పల్ పట్టణంలో జరిగిన బహిరంగ సభలో దర్శకుడు శంకర్ ని ఉద్యమంపై సినిమా తీయమని అడిగితే జై బోలో తెలంగాణ అన్న సినిమాను తీసి ఉద్యమ నిప్పును రాజేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పుడు బీసీ ఉద్యమానికి మద్దతుగా శంకర్ లాంటి దర్శకు లు బహుజన కోణంలోజయం మనదే లాంటి చిత్రాలను విస్తృతంగా తీయవలసిన అవసరం ఉందని తెలిపారు. రెండు కోట్ల మంది బీసీలను మోసగించిన ఈ దగా కోరు తనంపై సామాజిక బాధ్యతగా కవులు రచయితలు కళాకారులు తమ కళాలను గలాలను వినిపించాలని కోరారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**